# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 18, జులై 2023 — 8 పేజీలు


## సిఎంఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్



*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లుల యజమానులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లాలోని లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలోని బాయిల్డ్, పరా బాయిల్డ్ రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేశారు.

2 లో..

## స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లల....

# భవితకు చేటు



ఆటల పట్ల ఆసక్తి కలిగేలా నేర్పించాలి...

స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లలపై తీవ్ర ప్రభావం..

వివరాలు 2 లో..



- సెల్‌ఫోన్ వివియోగంపై తల్లిదండ్రుల ఆందోళన
- ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయంటున్న వైద్యనిపుణులు
- ఆటల పట్ల ఆసక్తి పెంచడం ద్వారా నియంత్రించొచ్చంటున్న మానసిక వైద్యులు

*ఆదిలాబాద్, ప్రభాతవార్త*

రెండేళ్లు నిండని పిల్లలు కూడా ఫోన్ గేమ్స్ ఆడుతున్నారు. కార్టూన్ వీడి యోలు చూసేస్తున్నారు. వారి చేతిలోంచి ఫోన్ తీసుకుంటే అల్లరిచేసి ఇచ్చేదాకా పట్టబడతారు. పిల్లలున్న ప్రతి ఇంట్లో తల్లిదండ్రులకు పెద్దసమస్యగా మారింది. భోజనం చేయాలంటే ఫోన్ ఇస్తే బుద్ధిగా తింటారని తల్లిదండ్రులే వారికి అలవాటుచేసి చివరికి ఎలా మాన్పించాలో అని తలలుపట్టుకుంటున్నారు. వయసుతోపాటు వినియోగం పెరుగుతుందేతప్ప తగ్గడం లేదని వాపోతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30లక్షల జనాబా ఉంటే ఇందులో సగానికి పైగా జనాభాకు సెల్‌ఫోన్లు అందుబాటులో ఉన్నట్లు నిర్వహించిన సర్వేలో తేలింది. కరోనా సమయంలో ఆన్‌లైన్ విద్య అందుబాటులోకి రావడంతో వినియోగం బాగా పెరిగిందని వార్షిక విద్యాస్థితి నివేదిక తేల్చింది. 2018కంటే ముందు 29.6శాతం ఉన్న వినియోగం 2022 వచ్చేసరికి 67.6శాతానికి పెరి గిందని గుర్తిం చారు.

## సమస్యలకు నిలయంగా

# రిమ్స్ ఆసుపత్రి

2 లో..

- వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు తప్పని తిప్పలు
- ఏజెన్సీ ప్రాంతాలలో ప్రభలుతున్న విష జ్వరాలు
- సుహాసిని రెడ్డి



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. జిల్లా నలుమూల నుండి అనేక సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. నిరుపేదలకు వైద్యం అందించాల్సిన ఏకైక ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా మారుతుందని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసీని రెడ్డి మండిపడ్డారు. రిమ్స్ ఆసుపత్రిలోని ఓపిలో రిజిస్ట్రేషన్ కోసం రోగులు బారులు తీరి ఉన్నారని తెలుసుకున్న ఆమె ఒపి వార్డుతో పాటు పలు విభాగాలను సందర్శించి రోగులను, సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్న అన్తరం మీడియాతో మాట్లాడారు.

2లో...

## ఇంద్రవెల్లి అమరుల పోరాట స్ఫూర్తిని

# కొనసాగిద్దాం

-బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

జల్, జంగల్ జమీన్ కోసం ఆదివాసీలు ఉద్యమిస్తే అప్పటి నియంత్ర పాలకులు అడవి బిడ్డలపై తుపాకీ గురిపెట్టి తూటాల వర్షం కురిపించరాని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బీఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ఆదివాసీలు రైతుకూలీలపై ఎలాంటి హెచ్చరికలు జరి చేయకుండా అప్పటి ప్రభుత్వం విచక్షణ రహితంగా దాడులు చేసి ఎంతో మంది ప్రాణాలను పొట్టనబెట్టుకుందన్నారు.

8లో...

## కాంగ్రెస్ పాలన

# పునరావృతం కావద్దు

- ఎమ్మెల్యే జోగురామన్న

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

నల్ల చట్టాలు తీసుకు వచ్చి రైతుల ఆగ్రహానికి గురైన ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణలు చెప్పారని, వారిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సైతం క్షమా పణలు చెప్పి తీరాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మావల మండల కేంద్రంలో నిర్వహించిన సమా వేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.







# స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లల భవితకు చేటు

ఆదిలాబాద్, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** రెండేళ్లు నిండని పిల్లలు కూడా ఫోన్ గేమ్స్ ఆడు తున్నారు. కార్టూన్ వీడియోలు చూసే స్తున్నారు. వారి చేతిలోంచి ఫోన్ తీసుకుంటే అల్లరి చేసి ఇచ్చేదాకా పట్ట బడతారు. పిల్లలున్న ప్రతి ఇంట్లో తల్లి దండ్రులకు పెద్దసమస్యగా మారింది. భోజనం చేయాలంటే ఫోన్ ఇస్తే బుద్ధిగా తింటారని తల్లిదండ్రులే వారికి అలవాట చేసి చివరికి ఎలా మాన్పిం చాలో అని తలలు పట్టుకుంటు న్నారు. వయసుతో పాటు వినియోగం పెరుగుతుందేతప్ప తగ్గడం లేదని వాపోతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30లక్షల జనాబా ఉంటే ఇందులో సగానికి పైగా జనాభాకు సెల్‌ఫోన్లు అందు బాటులో ఉన్నట్లు నిర్వహించిన సర్వేలో తేలింది. కరోనా సమయంలో ఆన్‌లైన్ విద్య అందు బాటులోకి రావడంతో వినియోగం బాగా పెరిగిందని వార్షిక విద్యాస్థితి నివేదిక తేల్చింది. 2018కంటే ముందు 29.6శాతం ఉన్న వినియోగం 2022 వచ్చేసరికి 67.6శాతానికి పెరిగిందని గుర్తించారు. ప్రైవేటు పాఠశాలల్లో 79శాతం మంది పిల్లలు స్మార్ట్‌ఫోన్‌ను వినియో గిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో 63.7శాతం మంది వాడుతున్నట్లు పేర్కొన్నారు.

**స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లలపై తీవ్ర ప్రభావం..**

స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ అలవాటును మాన్పించడానికి వైద్యులను సంప్రదించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎక్కువగా సెల్‌ఫోన్ వినియోగించే వారిని ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసు కోవాలని వైద్యులు చెబుతున్నారు. విని యోగించే సమయం ఎక్కువగా ఉంటే.. వీడియో గేమ్స్‌లో ఎక్కువసేపు నిమగ్నమైతే..ఆపిల్లల మానసిక స్థితి సరిగా ఉండదు. ప్రతిదానికి పేచిపెడుతుంటారు. విసుగు, కోసం పెరిగిపోతుంది. ఆలోచన విధానం మారి పోతుంది. సహజంగా ఉండే సామర్థ్యాలు తగ్గిపోతాయి. మొడికేస్తుంటారు. నిద్ర లేమి, ఊబ కాయం, వినికిడి సమస్యలు, కంటి



వ్యాధులు, శారీరక, మానసిక సమస్యలు ఏర్ప డతాయి.

**ఆటల పట్ల ఆసక్తి కలిగేలా నేర్పించాలి...**

తరచూ ఫోన్లలో ఉండే పిల్లలకు వారికి ఇతర ఆటల పట్ల ఆసక్తి కలిగేలా వాటిని నేర్పించాలి. ఇంట్లో ఉన్నప్పుడు చెస్, క్యారమ్స్ పులిమేక లాంటి ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి. సాయంత్రం వేళ క్రికెట్, స్విమ్మింగ్ తదితర ఆటలు ఆడు కునేందుకు అవకాశం కల్పించడంతో స్మార్ట్‌ఫోన్ వినియోగం 90శాతం తగ్గిందని ఆయన అన్నారు.

**ఆట వస్తువులు సమకూర్చాలి...**

పిల్లలు ఎంతసేపు ఫోన్‌తో గడుపుతున్నారు అనేది గుర్తించాలి. ఎక్కువ సేపు చూస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయనే వాటికి సంబంధించి వీడియోలు చూపించాలి. సెల్‌ఫోన్ వాడకానికి కొంత సమయం నిర్ణయించాలి. సాధ్యమె నంతవరకు ఫోన్ అందుబాటులో ఉంచకపోవడం మంచిది. పిల్లలు ఎక్కువసేపు ఫోన్ చూస్తు న్నారంటే వారికి తగిన సమయం తల్లిదండ్రులు ఇవ్వకపోవడమే కారణం అని నిపుణులు అంటున్నారు. సాధారణంగా ఇళ్లలో తల్లిదండ్రులు సెల్‌ఫోన్ చూడటం లేదా టివి చూడటంలో నిమగ్నమైపోతున్నారు. పిల్లలకు ఓ ట్యాబ్ లేదా ఇంకో ఫోన్ ఇచ్చేస్తున్నారు. పిల్లలు ఎక్కువ సేపు స్మార్ట్‌ఫోన్‌తో ఉండొద్దు అను కుంటే.. మనం పూర్తిగా మానేయాలి. ఇంటి పనుల్లో పిల్లలను భాగ స్వామ్యం చేయండి. కూర్చొని ఆడు కునేందుకు వీలుగా ఆటవస్తువులు సమకూర్చాలి. కథల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. శారీరక శ్రమ కలిగేలా అవుట్‌డోర్ గేమ్స్‌కు తీసుకెళ్లాలి.

**రోజు ఇంట్లో ఆడుకునేలా ప్రోత్సహించాలి...**

రోజు ఇంట్లో ఒక ఆటవస్తువును ఇచ్చి ఆడుకునేలా ప్రోత్సహించాలి. పిల్లల ఆసక్తిని బట్టి ఆటబొమ్మలు ఎంచుకొని వాటిని వారికి అందు బాటులో ఉంచడం, టాస్క్ లాంటివి ఇస్తే వాటిని పూర్తిచేయాలనే పట్టుదల పెరుగుతుంది. తల్లి, తండ్రిలో ఒకరు వారితో కలిసి ఆటలో పాల్గొంటూ ప్రోత్సహించాలి. సాయంత్రం వేళ బయ టకు తీసుకెళ్లడం, స్నేహితులతో ఆడుకునే అవకాశం కల్పించాలి.

**స్మార్ట్ ఫోన్ వల్ల పిల్లల్లో ఆరోగ్య సమస్యలు ఎక్కువే...**

స్మార్ట్‌ఫోన్ ఎక్కువగా వినియోగించడం పట్ల ఆరోగ్య సమస్యలు ఎక్కువయ్యే అవకాశ ఉందని పిల్లల వైద్య నిపుణులు చెబు తున్నారు. కరోనాలో వచ్చిన ఆన్‌లైన్ విద్యను కొన్ని పాఠశాలలు ఇప్పటికీ కొనసాగిస్తున్నాయి. ఇంటి పని, నోట్స్ తదితర వాటిని ఫోన్‌లో పంపిం చడంతో సెల్‌ఫోన్ వినియోగం తప్పనిసరి అయింది. చరవాణి ఎక్కువ ఉపయోగించే పిల్లలకు తలనొప్పి, కంటి సమస్యలు ఏర్పడు తున్నాయి. రేడియేషన్ ప్రభావంతో ట్యూమర్లు ఏర్పడుతున్నాయి. ఏకాగ్రత లోపిస్తుంది. మందబుద్ధి, సరిగా మాట్లాడ లేకపోవడం, చురుకుగా వ్యవహరించ లేకపోతు న్నారని పిల్లల వైద్య నిపుణులు చెబుతున్నారు.

**పిల్లలకు ఏదో ఒక పని కల్పించాలి..**

పిల్లలకు ఏదో ఒక పని కల్పించాలి. ఇటీవల అవుట్‌డోర్ గేమ్స్ ఆడటం లేదని మానసిక వైద్యులు అంటున్నారు. స్కూల్, ఇంటికి రాగానే హోంవర్క్, తర్వాత పిల్లలపై ప్రేమతో సెల్‌ఫోన్ చేతికి ఇస్తున్నారు. పిల్లలు బయిట ఆడుకునే అవకాశం కల్పించాలి. వారికి స్మార్ట్‌ఫోన్ దూరం చేయాలంటే ఆటల్లో నిమగ్నమయ్యేలా చూడాలి. శారీరక శ్రమతో రాత్రి కాగానే నిద్రపోతారు. పిల్లలు ఇంట్లో ఉన్న సమయంలో తల్లిదండ్రులు సెల్‌ఫోన్ చూడటం బాగా తగ్గించుకోవాలని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు.

# సమస్యలకు నిలయంగా రిమ్స్ ఆసుపత్రి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. జిల్లా నలుమూల నుండి అనేక సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. నిరుపేదలకు వైద్యం అందించాల్సిన ఏకైక ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా మారుతుందని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసీని రెడ్డి మండిపడ్డారు. రిమ్స్ ఆసుపత్రిలోని ఓపిలో రిజిస్ట్రేషన్ కోసం రోగులు బారులు తీరి ఉన్నారని తెలుసుకున్న ఆమె ఓపి వార్డుతో పాటు పలు విభాగాలను సందర్శించి రోగులను, సిబ్బందిని సమస్యలు అడిగి తెలుసుకున్న అన్తరం మీడియాతో మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందిస్తుఆన్నమని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా అది కేవలం మాటలకే పరిమితమైందని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబబనందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆరోపించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకునే స్థోమత లేక రిమ్స్‌కి వస్తే ఇక్కడ సౌకర్యాలు లేవని, ముఖ్యంగా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం కేంద్ర ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మిస్తే, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రిలో



వైద్యులు, సిబ్బంది నియామకం జరగలేదని, ఆసుపత్రిలో ఎంఆర్ఐ మిషన్ మార్చ్ నెలలో మంజూరు అయిన ఇప్పటి వరకు ప్రారంభం కాలేదని, అంబులెన్స్‌లు సరిపడా లేక పోవడంతో ప్రైవేట్ అంబులెన్స్‌లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆమె పేర్కొంది. అటు ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని, ఉన్న సిబ్బందికి జీతాలు సరిగా రావడం లేదని, ఆసుపత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ నిరుపయోగంగా మారిందని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నదున పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆమె రిమ్స్ డాక్టర్ అని కోరారు. స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న వెంటనే స్పందించి ఆసుపత్రిలో సమస్యలు పరిష్కారం అయ్యేలా రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

## నాటిన ప్రతీ మొక్కను పరిరక్షించాలి

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

నాటిన ప్రతీ మొక్కను పరిరక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉబెద్బిన్ యాహియ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జీవన్ దీప్ అనాథ ఆశ్రమంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా 30 రకాల పండ్ల మొక్కలను నాటారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకంపై భావితరాకలు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి పుల్లూరి శంకర్, కోట వెంకన్న, డైరెక్టర్ రమణ రెడ్డి, నాంపల్లి శంకర్, బర్సా పోచయ్య, కోశాధికారి సంజయ్‌కుమార్, పీఆర్‌వో ధర్మపురి వెంక టేశ్వర్లు, వార్డెన్ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి :** జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లుల యజమానులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్‌రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లాలోని లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలోని బాయిల్డ్, పరా బాయిల్డ్ రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బాయిల్డ్, పారా బాయిల్డ్ రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఆర్ఎం ఇండస్ట్రీస్, గాయత్రి పారాబాయిల్డ్ రైస్ మిల్, శివరామకృష్ణ ట్రేడర్స్, శ్రీరామచంద్ర పారాబాయి రైస్ మిల్, శ్రీరామ పారాబియి రైస్‌మిల్ రత్న గర్భ రైస్ మిల్, శివసాయి ఈ.పి రైస్ మిల్లులను తనిఖీ చేసి మిల్లులోని రిజిస్టర్లు ధాన్యం నిల్వలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. రైస్ మిల్లర్లు అందరు సిఎంఆర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆయా రైస్ మిల్లుల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి అమరుల
# పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



**మొదటి పేజీ తరువాయి :** జల్, జంగల్ జమీన్ కోసం ఆదివాసీలు ఉద్యమిస్తే అప్పటి నియంత్ర పాలకులు అడవి బిడ్డలపై తుపాకీ గురిపెట్టి తూటాల వర్షం కురిపించరాని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బీఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ఆదివాసీలు రైతుకూలీలపై ఎలాంటి హెచ్చరికలు జరి చేయకుండా అప్పటి ప్రభుత్వం విచక్షణ రహితంగా దాడులు చేసి ఎంతో మంది ప్రాణాలను పొట్టనబెట్టుకుందన్నారు. దేశంలో మరో జలియన్ వాలా భాగ్‌ను తలపించేలా వందలాది మంది అమరులై వేలాది మంది గాయాల పాలయ్యారని వివరించారు. ఆనాటి అమరవీరుల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణలో రాజకీయంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈసందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పారిశుధ్య కార్మికులందరిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గఇన్‌చార్జి బన్సీలాల్ రాథోడ్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్, ఖానాపూర్ అధ్యక్షులు కె. రాజేష్, మహిళ కన్వీనర్ కాంపెల్లి సంతోషి, ఇంద్రవెల్లి బీఎస్పీ మండల అధ్యక్షులు పెందూర్ అంకుష్, మహిళ మండల అధ్యక్షురాలు సోన్ కాంబ్లే, సుకేష్మా, ప్రధాన కార్యదర్శి సోయం రాందాస్, నాయకులు సోన్ కాంబ్లే సునీల్, లాండ్గే సాయికుమార్, సునీత, రాధబాయి పాల్గొన్నారు.

# కార్మికులపై పని భారం



హాజీపూర్, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 12 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు సమ్మె శిబిరాన్ని సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖప్రేమ్‌సాగర్ రావు దంపతుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావ్ మాట్లాడుతూ కరోనా సమయంలో కార్మికులు చేసిన సేవలు వెలకట్టలేవని కొనియాడారు. గత పన్నెండు రోజులుగా కార్మికులు చేసిన చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ కేవలం ఎనిమిది వేల జీతం ఇవ్వడం సరికాదన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలలో పంచాయతీ కార్మికుల సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. జీవో నెంబర్ 56ను రద్దు చేసి, ప్రతి గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఉద్యోగ భద్రతా కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగం కన్నా మెరుగైనా ప్రమాదభీమా కల్పిస్తామని, ఆరోగ్య శ్రీ ద్వారా 5లక్షల వరకు హాస్పిటల్లో మెరుగైన చికిత్స కల్పిస్తామని తెలిపారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వని ప్రభుత్వం దళిత, బిసి బంధు, గృహ నిర్మాణాలు ఇస్తామని ప్రజలను మభ్య పెడుతున్నారని అన్నారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వానికి ఓటు వేస్తే ఇగ మిగిలేది ం ఉండదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. తొమ్మిది ఏండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని మొత్తం అమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కార్మికులు ప్రజలు ఆశ్వీరదించి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోట రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, ఓబిసి జిల్లా అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి, ఓబిసి మండల అధ్యక్షులు సాంబారి కుటుంబ రావు, ఎంపీటీసీలు ఒడ్డె బాలరాజు, దేగ బాపు, పెద్దం పేట సర్పంచు పొట్టాల సుమలత-శ్రీశైలం గౌడ్, నాయకులు నాయికిని సురేందర్, మల్యాల రాజ్ కుమార్, జగన్ రెడ్డి, నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## పూర్ణచందర్‌కు ఘన స్వాగతం పలికిన కడెం మండల ప్రజలు

కడెం, ప్రభాతవార్త :



కడెం మండలంలోని నవాబ్‌పేట్, కల్లెడ గ్రామంలో సోమవారం ఉదయం బీఆర్ఎస్ యువ నాయకులు, ఖానాపూర్ నియోజకవర్గ ఆశాజ్యోతి, లోకల్‌నేత బాధవత్ పూర్ణచందర్ నాయక్ పర్యటించారు. గ్రామస్థులు అంతా కలిసి డప్పులతో యువ నాయకులను ఎదురుకుని ఘన స్వాగతం పలికారు. అనంతరం యువ నాయకులు గ్రామంలో గడప గడపకి వెళ్తూ అందరినీ ఆప్యాయంగా పలకరించారు. గ్రామస్థులతో మాటా మంతి సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించుకోగా గ్రామంలో ఉన్న ముసలవ్వలంతా తమ ఆశీర్వాదాలు తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీకే మా ఓటు మా లోకల్ అభర్థికే మా మద్దతు అంటూ తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు తమ సమస్యలు విన్నవించుకోగా సమస్యల పరిష్కారం దిశగా కృషిచేస్తానని వారికిహామీనిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుల వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు పూర్ణచందర్ నాయక్, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు వస్తేనే కేసీఆర్‌కు కొత్తపథకాలు గుర్తుకొస్తాయా..

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బోస్లే మోహన్‌రావు పటేల్**

కుభీర్, ప్రభాతవార్త :



ఎన్నికలు వస్తేనే కేసీఆర్‌కు ప్రజల్ని మోసం చేసేందుకు కొత్త కొత్త పథకాలు గుర్తుకు వస్తాయని, ప్రజలంతా గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ముధోల్ నియోజకవర్గ నాయకుడు బోస్లే మోహన్‌రావు పటేల్ అన్నారు. సోమవారం కుభీర్ మండలంలోని రంగశివుని, రంగశివునితాండ, చాత తండా, చాత, తదితర గ్రామాల్లో పల్లె పల్లెకు బీజేపీ, గడప గడపకు మోహన్‌రావు పటేల్ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగశివునిలో బీజేపీ పతాకావిష్కరణ చేసి ప్రజా సమస్యలపై రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు పటేల్ మాట్లాడుతూ జనాలను మోసం చేసేందుకే ఎన్నికలొచ్చినప్పుడు కేసీఆర్‌కు కొత్త పథకాలు గుర్తుకు వస్తాయని, ప్రచారం బారెడు.. ఇచ్చేది గోరంతే నని విమ ర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ తోక పార్టీయే నని ఈ పార్టీల నాట కాలను జనాలు రెండు గమని స్తున్నారన్నారు. ప్రజలు బుద్ధి చెబు తారన్నారు. మిషన్ భగీరథ నీరు రాకపోతే ఓట్లు అడుగనని చెప్పిన కేసీఆర్ పలు గ్రామాల్లో నీళ్లురాని సంగతి తెలువదా..! ఓట్లు అడిగేందుకు రావద్దని సవాల్ విసిరారు. రైతుబంధు పథకానికి కంటే ధీటుగా కేంద్రం యూరియా డిఏపీ ఎరువులపై అందిస్తున్న సబ్సీడీలను వివరించారు. రైతులకు ఉచితంగా ఎరువులను అందిస్తానని గొప్పలు చెప్పిన కేసీఆర్‌కఉ సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు గుర్తుకు రావడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో రైతులు, నిరుపేదలు నష్టపోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను క్యాలెండర్ రూపంలో వివరిస్తూ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాజాపా శ్రేణులు నాయకులు వెంకట్‌రావు పటేల్, పండిత్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ మండల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన నిర్మల్ నూతన డీఎస్పీ

సారంగాపూర్, ప్రభాతవార్త :



ప్రజారక్షణే పోలీసుల లక్ష్యమని నిర్మల్ నూతన డీఎస్పీ ఎ.గంగారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను సోమవారం సందర్శించారకు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి డీఎస్పీకి పూల మొక్కను అందజేసి ఆహ్వానించారు. మండల వివరాలను అడిగి తెలుసు



కున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి పోలీస్‌స్టేషన్ వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచు కోవాల న్నారు. ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్ లో పొందుపరచాలని సూచించారు. అనంతరం మండలం లోని ప్రసిద్ధిగాంచిన అడెల్లిపోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. వారివెంట నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఉన్నారు.

## హాస్పిటల్‌కు వెళ్లేదెలా..!

**- వర్షపు నీటితో చిత్తడిగా మారిన హాస్పిటల్ ప్రాంగణం**

**- ఇబ్బందులు పడుతున్న రోగులు**

**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

కుభీర్, ప్రభాతవార్త :

కుభీర్ మండల కేంద్రంలో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ చుట్టూ వర్షపునీరు నిలవడంతో హాస్పిటల్ ప్రాంగణం చిత్తడిగా మారింది. దీంతో హాస్పిటల్‌కు వచ్చే రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి హాస్పిటల్ ప్రాంగణం వర్షపు నీటితో నిండిపోయి ఇబ్బందులు పడుతున్న సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై హాస్పిటల్‌కు ఎలా వెళ్లాలని రోగులు మండి పడుతున్నారు. హాస్పిటల్‌కి వెళ్లేదారి లేకపోవడంతో చాలామంది రోగులు ప్రైవేటు హాస్పిటల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఏర్పడుతున్నప్పటికీ ఏ ఒక్కరు స్పందించక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు కష్టాలు గుర్తుకువస్తాయని, స్థానిక నాయకులపై పలువురు మండి పడు తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గవర్నమెంట్ హాస్పిట్ ప్రాంగణాన్ని పరిశీలించి సమస్య పరిష్క రించాలని స్థానికులు కోరుతున్నారు.



## శ్రీవిద్యానికేతన్ పాఠశాలలో వైభవంగా బోనాల జాతర వేడుకలు

**- పోతరాజు వేషధారణలతో అలరించిన చిన్నారులు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రం లోని ఇందిరానగర్‌లో గల శ్రీవిద్యా నికేతన్ పాఠశాలలో బోనాల జాతర ఉత్స వాలను అంగరంగ వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా రులు కొత్తబట్టలు ధరించి, పోతరాజుల వేషధారణలతో అందరిని ఆకట్టు కున్నారు. చిన్నా రులు చేసిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు బోనాల కుండలను తలపై పెట్టుకుని పలువీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు బోనాల పండుగతో ఉట్టిపడుతాయని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆలయాల్లో పోచమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఆషాడమాసంలో వచ్చే బోనాల పండుగ ఎంతో విశిష్టమైందని అన్నారు. అలాగే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారిలో మేధోశక్తి పెంపొందుతుందని అన్నారు. దీంతో సమాజంలో ఉన్న మంచిని విద్యార్థులు గ్రహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు బీజేపి ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్

ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :

టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్‌కుమార్ సోమవారం పిలుపునిచ్చారు. నాయ కులు, కార్యకర్తలు, ఐక్యతా చాటేలా సహపంక్తి భోజనాలు చేయాలన్నారు. ఆసిఫాబాద్ అసెంబ్లీలోని జిల్లా ,అన్ని మండలాలు, బూత్ స్థాయి నాయకులు హాజరై జయప్రదం చేయాలని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా మంగళవారం ఆయా రాష్ట్రాల్లో , జిల్లాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని కుమ్రం భీం ప్రాజెక్టు వద్దకు ఉదయం 11 గంలకు ప్రతీ కార్యకర్త టిఫిన్ బాక్కులతో చేరుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు.

# కోల్ ఇండియాలో లేని హక్కులు సింగరేణి కార్మికులకు కల్పించిన ముఖ్యమంత్రి కేసిఆర్

## -తెబొగాకాసం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు



నస్పూర్, ప్రభాతవార్త

కోల్ ఇండియాలో లేని ఎన్నో హక్కులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సింగరేణి కార్మికులకు కల్పించారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావ్ అన్నారు. సోమవారం తెబొగకాసం శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షతన ఐకె 1ఏగని పై జరిగిన గేట్ మీటింగ్‌లో తెబొగాకాసం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు మాట్లాడుతూ కారుణ్య నియామకాలతో ఎంతో మంది కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్మికులకు 10లక్షల వడ్డీ లేని రుణం, కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ వైద్యం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పెండింగ్‌లో ఉన్న కార్మికుల వారసులకు ఉద్యోగాలు కల్పించాలని సీఎం కేసిఆర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. గత నెల ముఖ్యమంత్రి కేసిఆర్ మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా మాట్లా డుతూ సింగరేణిలో ప్రొడక్షన్, టర్నోవర్ పెరిగి అత్య ధిక లాభాలు రావడంతో కార్మి కులు లాభాల వాటా లక్షకు పైగా పొందడం జరుగుతుందని, ఈ ఏడాది సంస్థ లాభాల్లో కార్మి కులకు 700 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు సీఎం తెలిపారన్నారు. 190 అండర్ గ్రౌండ్, 240 సర్ఫేస్ మాస్టర్లు పూర్తి చేసిన బదిలీ వర్కర్లకు నెల రోజుల్లోగా జనరల్ మజ్దూర్ పదోన్నతి ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఢీకొండ అన్నయ్య, మంద మల్లారెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, వెంగల కుమారస్వామి, భూపతి అశోక్, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, గడ్డం మల్లయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## -మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావు

దండేపల్లి, ప్రభాతవార్త



దండేపల్లి మండలంలో గత పన్నెండు రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు సోమవార సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అసమర్థ పాలనలో గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించే పరిస్థితి లేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించే విధంగా, వారి అన్ని డిమాండ్లను నెరవేర్చుటకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం వెల్గానూర్ గ్రామానికి చెందిన చుంచు గంగన్న ప్రమాదవశాత్తు గాయపడి అపస్మారకస్థితిలో ఉండగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపా యల ఆర్థిక సాయం అందించారు. కొర్విచెల్మ గ్రామానికి చెందిన గంగాధరి మల్లేష్ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపా యల ఆర్థిక సహాయం అందించారు. మండలం లోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం త్రిమూర్తి, ముత్యాల శ్రీనివాస్, బిల్లకూరి శంకరయ్య, బాబు కాంతారావు, వనపర్తి రవి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికలతో ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలి

## -సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్ రెడ్డి

నస్పూర్, ప్రభాతవార్త



వర్షాకాలం దృష్ట్యా ఉపరితల గని క్వారీలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటూ ముందస్తూ ప్రణాళికలతో నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని సింగరేణి డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) జి.వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం సింగరేణి డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డితో కలిసి శ్రీరాంపూర్ ఉపరితల గనిలో పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించాలి, ఓబి ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఓబి వెలికితీత పనులు త్వరగా ప్రారంభించాలని జీవీఆర్ కాంట్రాక్ట్ ప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమ్ రెడ్డి, ఇంచార్జి గని మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, సర్వే అధికారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా రాందేవి చిన్న వెంకటేష్

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మంచి ర్యాల జిల్లా లక్షెట్టిపేట యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుగా రాందేవి వెంకటేష్‌ను ఏఐసీసీ మెంబర్ మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు ఎంపిక చేశారు. ఈ సంద ర్భంగా వెంకటేష్ మాట్లా డుతూ లక్షెట్టిపేట మండల యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షునిగా నియమించిన ఏఐసీసీ మెంబర్ మీజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్, జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్, స్థానిక నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా పైనమ్మకం ఉంచి మున్సిపల్ పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి బలోపేతనానికి కృషి చేస్తూ యువతను బలోపేతం చేస్తానన్నారు. సీనియర్ నాయకులకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా పార్టీకి న్యాయం జరిగేలా పోరాడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షలు చింత అశోక్ కుమార్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, జిల్లా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమెల రాజు, మండల అధ్యక్షులు పింగిలి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అంకతి శ్రీనివాస్, రాందేని పెద్ద వెంకటేష్, దమ్మని లచ్చన్న, గుత్తికొండ శ్రీధర్, నవాబ్, నల్లపు ప్రవీణ్, గురుమూర్తి, హజి, రాజు, అమీర్, దేవి శ్రీను, మడిపల్లి స్వామి మనోమర్, నరసింహ చారి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెకు సిపిఐ సంఘీభావం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లిలో గత 12 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలు పెంచాలని, సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సమ్మాయ కార్యదర్శిలుగా నియమించాలని రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె చేస్తున్నారు. వీరు చేస్తున్న న్యాయపరమైన సమ్మెకు బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ రేగుంట చంద్రశేఖర్ భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బి.కే.ఎమ్.యు జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం, జిల్లా సమితి సభ్యులు బియ్యాల ఉపేందర్, నాయకులు సింగారావు భరత్ తదితరులు పాల్గొన్నారు.




# పక్కా భవనం నిర్మించాలి

## -ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ వసతి గృహం ఎస్సీ బాలురకి వెళ్లి విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం అల్లి సాగర్ ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, సబ్బని రాజేంద్రప్రసాద్ ఎఐఎస్డిఎస్ జిల్లా కార్యదర్శి, మురళి శ్రావణన టిజివిపి జిల్లా అధ్యక్షులు, రెడ్డి చరణ్ పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ శిథిలావస్థలో భవనం ఉండటం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని, కాంట్రాక్టర్‌కు అప్పగించిన బిల్లు రావడం లేదని మధ్యలోనే ఆపడం వల్ల వర్షంలో విద్యార్థులు ఎప్పుడు కూలుతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం వెళ్లదీస్తుతున్నారని, తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులపై సవితి తల్లి ప్రేమం చూపిస్తుందని, ఓట్ల రాజకీయం చేస్తుందని, విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని, వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న వసతి గృహన్ని తొలగించి పక్కా భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భూగర్భ గనుల్లో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి

## -రక్షణే ప్రథమం, రక్షణే ఎల్లప్పుడు అనే నినాదంతో ముందుకెళ్లాలి

## -సింగరేణి డైరెక్టర్(పిపి)జి.వెంకటేశ్వర రెడ్డి

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియాలోని భూగర్భ గనుల్లో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, లాభాలు సాధించడానికి సంబంధిత అవసరమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం నస్పూర్ పట్టణంలోని సింగరేణి అతిథి గృహంలో ఏరియాలోని భూగర్భ, ఉపరితల గనుల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు సాధించిన బొగ్గు, ఓబి ఉత్పత్తి సాధించవలసిన ఉత్పత్తి లక్ష్యాలు, భూగర్భ గనుల్లో ఖర్చులు తగ్గించుకోవాల్సి న ఆవశ్యకతపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సాధించాలని, రోజువారి ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తూ, బొగ్గు రవాణా చేయాలన్నారు. అవసరమైన యంత్రాలు, యంత్ర సామాగ్రి పై ఆయా గనుల ఏజెంట్లు, మేనేజర్లతో చర్చించారు. రక్షనే ప్రథమం రక్షణే ఎల్లప్పుడు అనే నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీయం రఘుకుమార్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.పురుషోత్తమ రెడ్డి, ఇంచార్జి ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజిఎంలు, ఏజెంట్లు, అన్ని గనుల మేనేజర్లు, గ్రూప్ ఇంజనీర్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజు చేయడమ సీఎం కేసిఆర్ లక్ష్యం

**... రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు**

**... సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

**... ఈస్‌గాం రైతు వేదికలో రైతులతో సమావేశం**






**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**

దేశానికే వెన్నుముఖ అయిన రైతు రాజు చేయా లనేది ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు లక్ష్యమని రైతులకు 24 గంటల కరెంటు అందించడం సీఎం కేసిఆర్ నాయకత్వం లోనే సాధ్యమవుతుందని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం విలేజ్ నెం.5లోని రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రైతులనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్బవించిన తర్వాత రైతుల సంక్షేమం కోసం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని ఏ రాష్ట్రం రైతుల కోసం ప్రవేశపెట్టిని పథకాలు రైతు బంధు, రైతు భీమా, మిషన్ కాకతీయ పథకంతో చెరువులను బాగుచేసి అభివృద్ధికి కృషిచేశారని అన్నారు. ఇప్పటి వరకు 136 మంది రైతులు చనిపోయారరని వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు రైతు భీమా పథకం కింద మంజూరైన సుమారు 7 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కరెంటు, ఎరువులు, నీళ్ల లేకుండా రైతులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని రైతులకు రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత కరెంటు అందిస్తూ రైతుల అండగా ఉంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా వ్యవహిస్తుందని, రాష్ట్రంలో రైతులకు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఈస్‌గాం నం.5లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే కోనేరు కోనప్పను ఎంఈఓ భిక్షపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మండల ఎంపీపీ శంకర్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 20న జిల్లా స్థాయి డాన్స్‌పోటీలు

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**

ఆగస్టు 20వ తేదీన జిల్లా స్థాయి డాన్స్‌పోటీలు నిర్వహించడం జరుగుతుందని కుమ్రం భీం జిల్లా ఒలంపిక్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని బాలభారతి ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌లతో సీనియర్ డాన్సర్ యాంకర్ మారం అమరావతి అధ్యక్షతన జిల్లా ఒలంపిక్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతసమఆూ తెలంగాణ రాష్ట్ర స్థాయి ఒలంపిక్ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆదేశాల మేరకు కుమ్రం భీం జిల్లా స్థాయి డాన్స్ పోటీలు ఆగస్టు 20వ తేదీన ఆదివారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ డాన్స్ పోటీలలో బ్రేక్, బోయింగ్, హిప్పో, సల్సాలతో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రంతో పాటు బహుమతులు రాష్ట్ర స్థాయి సెలక్షన్‌కు పంపడం జరుగుతుందని రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి నేషనల్ స్థాయిలో పంపడం జరుగుతుందని, నేషనల్‌లో ఎంపికైన వారికి ఒలంపిక్‌లో ఫ్రాన్స్‌లో జరిగే పోటీలకు పంపండం జరుగుతుదనం వారు అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అసోసియేషన్ ద్వారా మొదటి సారిగా నిర్వహించబడుతున్న పోటీలకు జిల్లాలోని డాన్స్ మాస్టర్స్ అందరూ డాన్స్ పోటీల్లో పాల్గొనాలని జిల్లా లోని ప్రభుత్వం



విద్యాధికారులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ హైస్కూల్, కాలేష్ విద్యార్థులు, వివిధ సంఘ సేవకులందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డాన్స్ మాస్టర్ డోంగ్రి సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బూడిది గోపాల కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ కోట వెంకన్న, గౌరవ సలహాదారులు డాక్టర్ గజ్జెల నాగేశ్వర్‌రావు, వైస్ ప్రెసిడెంట్ చిప్పకూర్తి దేవదాస్, ప్రధాన కార్యదర్శి మేడి కార్తిక్, డాక్టర్ మాస్టర్లు కుమారి స్వేత, కళవేణి రాజేష్, పరుసు రాజశేఖర్, రిజ్వాన్, చిట్ల రాజ్‌కుమార్, ఘంటసాల రాములు, కుమారి తేరేలా వాగ్దేవి, వినోద, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు కుమార్, సలహాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- సర్పంచ్ తర్రె ప్రభలత**

**రుద్రంగి, ప్రభాతవార్త :**

వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ తర్రె ప్రభలత అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా క్లోరినేషన్‌పై ఇంటింటా తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తర్రె ప్రభలత మాట్లాడుతూ నీటిని కుండీల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉంచకూడదన్నారు. ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచితే దోలు పెరిగే అవకాశం ఉంటుందని వాటిని సమూలంగా నాశనం చేయడానికి మురికివాడల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉంచిన కుండీల్లో కిరోసిన్ పోయాలని తెలిపారు. దోమలతో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యాలాంటి జ్వరాలు వస్తాయాన్నరు. ఇండ్ల ముందు నిరుపయోగంగా ఉన్న నీటి కుంటలను మూసివేయాలని, నిల్వ ఉంచిని నీటిని యజమానులతో పారబోయించారు. మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు



**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా జడ్పి వైస్ చైర్మన్

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి గ్రామ వద్ద ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ నితిన్ అనే యువకుడు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సోమవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ నితిన్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సహాయంగా 10 వేల రూపాయలను మృతుడి కుటుం సభ్యులకు అందజేశారు. జిల్లా జడ్పి వైస్ చైర్మన్ వెంట మాజి జడ్పిటిసి మౌల్కర్ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## ఇందూరి మధుకు సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :**



తెలంగాణ పెంయింటింగ్ చిత్ర కళాకారుల సంక్షేమ సమితి రాష్ట్ర కోశాధికారిగా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన ఇందూరి మధును ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మధును చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ కళాకారుల సంక్షేమానికి మధు అంకితభావంతో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి వెంకన్న, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం నిర్వహించిన గోలి మోహన్

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణంలోని ఉజ్జయిని మహంకాళి బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోలి మోహన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకుంటూ అమ్మవారికి బోనం సమర్పించే ఆనవాయితీలో భాగంగా పట్టణంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల పండుగకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి రైతన్నలకు సహకరిస్తూ సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ భక్తుల సౌకర్యార్థం గోలి మోహన్ అన్నదాన కార్యక్రమానికఇక బియ్యాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా అన్నదానానికి సహకరించిన గోలి మోహన్‌కు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆదిలాబాద్ వార్త

# కాంగ్రెస్ పాలన పునరావృతం కావద్దు

**- ఎమ్మెల్యే జోగురామన్న**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

నల్ల చట్టాలు తీసుకు వచ్చి రైతుల ఆగ్రహానికి గురైన ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణలు చెప్పారని, వారిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సైతం క్షమాపణలు చెప్పి తీరాలని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మావల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు నిర్వహించిన సమావేశంలో భాగంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అంతకు ముందు ట్రాక్టర్‌లతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.



ఈసందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ట్రాక్టర్ నడిపి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. జై తెలంగాణ.. జై జోగురామన్న నినాదాలతో సభ ప్రాంగణం మారుమోగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మూడు గంటల కరెంట్ కావాలో.. మూడు పంటలు కావాలో తేల్చుకోవాలన్న నినాదంతో విస్తృతంగా చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రైతు బాగుపడితే సమాజం బాగుపడుతుందన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎదురైనటువంటి సమస్యలు పునరావృతం కాకుండా పని చేస్తున్నటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజానీకం అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ, డీసీసీబీ చైర్మన్లు రౌత్ మనోహర్, అడ్డి భోజారెడ్డి, జడ్పీటీసీ వనిత రాజేశ్వరర్, సర్పంచ్ దొగ్గలి ప్రమీల రాజేశ్వర్ ఎంపీపీ సంగీత ఏవన్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, మడావి నారాయణ, విజయ్, ఆసిఫ్, సంతోష్ పాల్గొన్నారు.

## చర్చిని సందర్శించిన జడ్పీ చైర్మన్



**ఉట్నూర్, ప్రభాతవార్త:**

పట్టణంలోని గంగన్నపేట్‌లోని మోరియా చర్చును ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జడ్పీ చైర్మన్‌కి నీటి సమస్య గురించి తెలపగా ఈ విషయానికి జడ్పీ చైర్మన్ స్పందించి చర్చ్ ఆవరణలో బోర్ మోటార్ వేయించి నీటి సౌకర్యం కల్పించారు. అనంతరం జడ్పీ చైర్మన్‌కి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సలిముద్దీన్, మాజీ ఎంపీటీసీ సిద్ధం రాజేశ్; లక్కారాం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, దావుల రమేశ్; గుగ్గిళా శంకర్, రత్నం, ఫాదర్, కామేరి రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**-ఎమ్మెల్సీదండే విఠల్**

**ఉట్నూర్, ప్రభాతవార్త:**

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తడిసిన స్తంభాలను పట్టుకోవద్దని, తడిసిన విద్యుత్ మీటర్లను ముట్టారదని, ఇంటోలన ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో అంటుకోవద్దని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కోరారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి చుట్టూ పక్కల నాళిలు, మోరీలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని తెలిపారు. వ్యాధుల దృష్ట్యా పిల్లలు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత



**నేరడిగొండ,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతున్న రాథోడ్ యోగేశ్వర్ హైదరాబాద్ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రాథోడ్ యోగేశ్వర్‌కు ఎన్‌సీసీ బృందం చికిత్స నిమిత్తం రూ.60వేలు పొగుచేసి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల కార్యవర్గానికి సన్మానం



**ఉట్నూర్, ప్రభాతవార్త:**

ఉట్నూర్ మండల కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మహమ్మద్ ఖలీముద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇందారపు వకీల్ అఖిల్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాజిద్‌ఖాన్, మండల కాంగ్రెస్ సెక్రటరీ మసూదన సోయల్, సంయుక్త కార్యదర్శి కోలపురం శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీ పెందూర్ ప్రభాకర్, కాంగ్రెస్ ఖానాపూర్ నాయకులు సన్మానించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుర్కా బాపరావు, నాగపూర్ సర్పంచ్ సునీల్ జాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమ్మ విజయ్, ఉట్నూర్ మండల అధ్యక్షుడు కోమటి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్ హర్షద్, దుర్వ మహేష్ పాల్గొన్నారు.

## బిక్షాటన చేపట్టిన పారిశుధ్య కార్మికులు

**నేరడిగొండ, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 12వ రోజు సందర్భంగా పారిశుధ్య కార్మికులు డప్పులతో మండల కేంద్రంలోని ప్రతి షాప్‌కు వెళ్లి భిక్షాటన నిర్వహించారు. న్యాయమైన డిమాండ్లను సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు రాజేశ్వర్, పోశెట్టి, విఠల్, అశోక్, ఇతర పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## బాధితులకు పరామర్శ



**బోథ్, ప్రభాతవార్త:**

మండలంలోని లంబాడీతండా, బాబెర గ్రామ సర్పంచ్ ఆడే బాబు సింగ్ ఇటీవలే అపెండెన్స్ ఆపరేషన్ చికిత్స చేయించుకున్నారు. ఈవిషయం తెలుసుకున్న నేరడిగొండ జడ్పీటీసీ అనిల్ జాదవ్ బాబు సింగ్‌ను పరామర్శించారు. అలాగే కన్నుగట్ట గ్రామానికి చెందిన గంగమల్లు ఓ బైక్ యాక్సిడెంట్ గురై చేయి ఫ్రాక్చర్ అయి బాధపడుతున్న తనను పరామర్శించారు. అనంతరం కైలాస్ టేక్‌డి దేవాలయానిన దర్శించుకున్నారు. వారితో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్‌రెడ్డి, బిక్క లక్ష్మణ్ ఉన్నారు.

## పారిశుధ్య కార్మికుల ధర్నాకు మద్దతు తెలిపిన అంబేద్కర్ సంఘం



**బోథ్, ప్రభాతవార్త:**

మండలంలోని గత 12 రోజులుగా తమ హక్కుల కోసం ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులకు సోమవారం మండలంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు మద్దతు తెలపడం జరిగింది. ఈసందర్భంగా అంబేద్కంర్ సంఘం మండల అధ్యక్షులు కంది ప్రవీణ్ మాట్లాడుతూ కార్మికుల సేవ వల్లనే ప్రజలు ఆరోగ్యంగా ఉన్నారని, వారు లేకపోతే సమాజం లేదని వారి సేవ ఎనలేనిదని ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్‌లను నెరవేర్చాలన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి బత్తుల రమేశ్, సలహాదారులు సాగర్, పసుల చంటి, సంతోష్, సభ్యులు భూమన్న, ప్రభాకర్, పాల్గొన్నారు.

## బోథ్ రెవెన్యూ డివిజన్ సాధనకై ఏకమైన ప్రజలు

**– రెవెన్యూ డివిజన్ ఏర్పాటయ్యే వరకు పోరాటం చేస్తాం**

**బోథ్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమ స్ఫూర్తిని నింపిన ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆయా జిల్లాలు వివిధ మండలాలు ఏర్పడి అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్న బోథ్ మండల మాత్రం అలాగే ఉండిపోయిందని తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బోథ్ అస్తిత్వ ఉద్యమానికి పురుడు పోస్తు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సోమవారం స్థానిక బస్టాండ్ ఎదుట రిలే దీక్షలు చేపట్టడం జరిగిందని, మండలంలోని రెవెన్యూ డివిజన్ డీఎస్పీ రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఫైర్ స్టేషన్ తరలిపోయిన కార్యాలయాలలు తిరిగి వచ్చే వరకు రిలే దీక్షలు చేపడుతూ ఉద్యమాన్ని ఉధృతం చేయడం జరుగుతుందని బోథ్ రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు హెచ్చరించారు. ఈదీక్షలో పసుల చంటి, రవి, సుమీర్‌భాష, జక్కుల వెంకటేష్, అనిల్ మాసం, లింగంపల్లి నరేష్, అజార్, సూర్యం, బత్తుల రమేశ్ పాల్గొన్నారు.

## దిలావర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌ను

# తనిఖీచేసిన నిర్మల్ నూతన డీఎస్పీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని నిర్మల్ నూతన డీఎస్పీ ఎ.గంగారెడ్డి పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భగా సోమవారం రోజు దిలావర్‌పూర్ మండల పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్‌లో ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, 100 డయల్‌కు త్వరితగతిన స్పందించి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సూచించారు. వాహనాలు తనిఖీ చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డీఎస్పీ



వెంట గ్రామీణ సీఐ, స్టేషన్ ఎస్సై పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు సదర్మాట్ ఆయకట్టులో పడి యువకుడి మృతి



**ఖానాపూర్, ప్రభాతవార్త :**
ఖానాపూర్ మండలం మేడంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల సదర్మాట్ ఆయకట్టు వద్ద ఉన్న నీటిలోపడి యువకుడు మృతిచెందాడు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ రియన్ 17 సంవత్సరాల యువకుడు మిత్రులతో కలిసి విహారయాత్రకు సదర్మాట్‌కు వచ్చి నీటిలో స్నానం చేయడానికి దిగాడు. నీరు ఉద్రితి ఎక్కువగా ఉండడంతో నీటిలోపడి గల్లంతు అయ్యాడు. ఈ విషయం యువకుడి బంధువులకు తెలియజేయడంతో వారు ఖానాపూర్ పోలీసులకు సమాచారాన్ని తెలియజేశారు. పోలీసులు రెస్క్యూటీమ్ సహాయంతో గల్లంతైన యువకున్ని గాలించి వెలికితీశారు. రాయన్ అప్పటికే మృతిచెందాడు. ఈ గాలింపు చర్యలో పోలీసులు, రెస్క్యూటీమ్, గ్రామపంచాయతీ జాలర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**
ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని యువ నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు ప్రణయ్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు డిగ్రీ కళాశాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలంలో విధ్యార్థులు బురదమడుగుల నుంచి కళాశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. అదే విధంగా తాగునీటి సౌకర్యం లేదని, కళాశాలకు క్రీడా మైదానం ఉన్నప్పటికి చదును చేయకకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా ఖాళీగా ఉన్న పోస్టులు బర్తిచేసి విద్యార్థులు సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే తీసుకొచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో స్థానికులు నాగరాజు, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.



## టోంకిని ఆంజనేయస్వామిని దర్శించుకున్న సిద్దిపేట అడిషనల్ కలెక్టర్



**సిర్పూర్ (టి),ప్రభాతవార్త :**
సిర్పూర్ (టి) మండలంలోని టోంకిని ఆంజనేయ స్వామి మొక్కలు చెల్లించుకున్న సిద్ధిపేట అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం రోజున కుటుంబ సమేంతంగా మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో ఆసిఫాఆద్ రిటర్నింఇంగ్ అధికారిగా విధులు నిర్వహణలో టోంకిని ఆంజనేయస్వామిని దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. బదిలీపై సిద్దిపేట్ జిల్లాకి అడిషనల్ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లడం జరిగిందని అన్నారు. ఆలయ కమిటి వారు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట కౌటాల తహసీల్దార్ సాయన్న, ఆలయ కమిటి మారుతి, సాగర్, చంద్రశేఖర్, మహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన సత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ దండెవిఠల్



**కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :**
పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన సంత్రాన్ని సోమవారం ఎమ్మెల్సీ దండే విఠల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య అన్నదాన సత్రం వల్ల పేద ప్రజలకు ఒక పూట కడుపునిండా భోజనం పెట్టే ఆలోచనతో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వమించే అన్నదాన కార్యక్రమం ఎంతో మహోత్తరమైందని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంకు వచ్చిన వారికి పలువురికి భోజనం వడ్డించారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో సోఫీనగర్‌లో బస్తీబాట కార్యక్రమం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో సోఫీనగర్ వార్డులో సోమవారం రోజు బస్తీబాట కార్యక్రమంను పార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భగా వార్డులో ప్రతీ ఇంటికి తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని సయ్యద్ హైదర్ పేర్కొన్నారు. కాలనీలోని ప్రజలు తమ సమస్యలను తమకు తెలిపారని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆమ్ ఆద్మీ పార్టీ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ టౌన్ కన్వీనర్ ద్యావరశెట్టి రవీంధర్, కో కన్వీనర్ సాయికుమార్, టౌన్ మైనార్టీ కన్వీనర్ సోఫి మహమ్మద్ ఇమ్రాన్, అలీషా, మహమ్మద్ అలీఖాన్, ఆప్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో అత్యల్ప వర్షపాతం నమోదు

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**
గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో నిర్మల్ జిల్లాలో అత్యల్ప వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాలోని కుభీర్‌లో 2.6 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదైందని, అలాగే తానూర్‌లో 5.8, బాసరలో 9.6, ముధోల్‌లో 9.4, భైంసాలో 2.8, కుంటాలలో 2.6, నర్సాపూర్(జి)లో సున్న, లోకేశ్వరంలో 2.2 మి.మీ, దిలావర్‌పూర్‌లో 1.2, సారంగాపూర్‌లో సున్న, నిర్మల్‌లో 1.8, సోన్‌లో 1.6, లక్ష్మణచాంద 2.4, మామడలో 1.2, పెంబిలో సున్న, ఖానాపూర్‌లో 2.4, కడెం పెద్దూర్‌లో 1, దస్తురాబాద్‌లో సున్నగా వర్షపాతం నమోదు కాగా జిల్లా మొత్తంగా చూసుకుంటే 2.5 శాతం మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బైఠాయించిన గ్రామపంచాయతీ కార్మికులు



**కడెం, ప్రభాతవార్త :**
గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కడెం మండల పంచాయతీ కార్మికులు సోమవారం మధ్యాహ్నం కడెం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. పంచాయతీ కారఇ్మకులకు కనీస వేతనం 19 వేలు చెల్లించడంతో పాటు వారి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు మహేష్, కార్మిక సంఘం కార్మికులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం.. మరోసారి అధికారం మనదే

### -ఎమ్మెల్యే దివాకర్ రావు

*దండేపల్లి, ప్రభాతవార్త*



రైతులకు ఉచిత కరెంట్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ రైతు వేదికల వద్ద రైతులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా సోమ వారం దండేపల్లి మండల ముత్యం పేటలోని రైతు వేదిక వద్ద ముఖ్య అతిథిగా మంచి ర్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు దశాబ్దాల పాలనలో వ్యవసాయాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి రైతులను గోసపెట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి అదే పనిచేస్తున్నదని విమర్శించారు ఐదు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీ కరెంట్ ఎరువులు, నీళ్ల ఇవ్వకుండా ప్రాజుక్ట్‌లు కట్టకుండా చెరువులు బాగుచేయకుండా వ్యవసాయాన్ని అథోగతి పాలు చేసి, రైతన్నల ఆత్మహ్యాలకు కారణమైందని ధ్వజమెత్తారు ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్న తెలంగాణ రైతుల కడుపులు కొట్టే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతులకు మూడు గంటల కరెంటు చాలన్న వాఖ్యలపై నైతులకు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరెంట్ పరిస్థితులపై రైతలు గుండెల పై చేతులు వేసుకొని ఆత్మపరిశీల చేసుకోవాలని కోరారు. ఆరుగంటల పాటు కరెంటు ఇస్తానన్న కాంగ్రెస్ ఏనాడైనా మూడు గంటల పాటైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు. నాడు నాట్లు వేసే కాలం వచ్చిందంటే ఎరువుల దుకాణాల ముందు చెప్పుల వరుసలు, విద్తనాలు దుకాణాల ముందు క్యూలైన్లు ఉండేవి కావా అని ప్రశ్నించారు. ఎండకాలం వచ్చిదంటే ఎండిన పంటలు, సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు నిత్యకృత్యమయ్యేవని గుర్తుచేశారు. 2014 తర్వాత సీఎం కేసిఆర్ నేతృత్వంలో ఒకవైపు సాగునీటి ప్రాజెక్టలు, మిషన్ కాకతీయతో చెరువులను బాగుచేస్తూనూ మరోవైపు రైతుబంధు వంటి విప్లవాత్మక పథకాలు అమలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కో ఆర్డినేటర్ మోటపలుకుల గురవయ్య, ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, స్థానిక సర్పంచ్ విఠల్, ఎంపిటిసి ముత్తె రాజన్న, రైతు బంధు కోఆర్డినేటర్లు కట్ల మల్లేష్, తోట రమణయ్య, సహకార సంఘం అధ్యక్షులు కసనగొట్టు లింగన్న, మాజీ ఎంపిపి బండారి మల్లేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చుంకచు శ్రీనివాస్, నాయకులు మోటపలుకుల సత్తయ్య, పత్తిపాక సంతోష్, నలిమెల మహేష్, శంకర్ రావు, గొర్ల మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలన పునరావృతం కావద్దు

### - ఎమ్మెల్యే జోగురామన్న

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

నల్ల చట్టాలు తీసుకు వచ్చి రైతుల ఆగ్రహానికి గురైన ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణలు చెప్పారని, వారిని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సైతం క్షమా పణలు చెప్పి తీరాలని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మావల మండల కేంద్రంలో నిర్వహించిన సమా వేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు నిర్వహించిన సమావేశంలో భాగంగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అంతకు ముందు ట్రాక్టర్‌లతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ట్రాక్టర్ నడిపి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. జై తెలంగాణ.. జై జోగురామన్న నినా దాలతో సభ ప్రాంగణం మారు మోగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మూడు గంటల కరెంట్ కావాలో.. మూడు పంటలు కావా లో తేల్చు కోవాలన్న నినాదంతో విస్తృ తంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డారు. రైతు బాగుపడితే సమాజం బాగు పడుతుందన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎదురైనటువంటి సమస్యలు పునరా వృతం కాకుండా పని చేస్తున్నటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజానీకం అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ, డీసీసీబీ చైర్మన్లు రౌత్ మనోహర్, అడ్డి భోజారెడ్డి, జడ్పీటీసీ వనిత రాజేశ్వరర్, సర్పంచ్ దొగ్గలి ప్రమీల రాజేశ్వర్ ఎంపీపీ సంగీత ఏవన్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, మడావి నారాయణ, విజయ్, ఆసిఫ్, సంతోష్ పాల్గొన్నారు.



# రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పలేక పోవడం సిగ్గుచేటు

**జైనథ్, ప్రభాతవార్త:** అన్నదాతలు బాగుపడితే చూడలేని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు త్వరలోనే మూల్యం చెల్లించుకోక తప్పదని, రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పలేక పోవడం సిగ్గుచేటని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసనగా ఏర్పాటు చేసిన సమా వేశాల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి, కాంగ్రెస్ హయాంలోని పరిస్థితులు, ప్రస్తుతం వ్యవసాయానికి ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు జైనథ్ మండలం లోని సిర్సన్న, గిమ్మ గ్రామాల్లో సోమవారం నిర్వ హించిన సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని రైతులతో చర్చించారు. ముందుగా ఆయా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు డప్పు చప్పుల్ల నడుమ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం సమావేశాలు ఏర్పాటు చేసి రైతులతో వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో అన్నదాతలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్ పథకాలను అమలు చేసింద న్నారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవ ర్ధన్, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, గ్రంథా లయ చైర్మన్ రావుత్ మనోహర్, రైతుబంధు జిల్లా సమన్వయ సమితి కో ఆర్డినేటర్ రోకండ్ల రమేశ్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ ఎస్.లింగారెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, వెంకట్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన జిల్లా జడ్పి వైస్ చైర్మన్

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలం సీతానగర్ గ్రామ పరిధిలోని గంగన్నగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మౌల్కర్ శంకర్‌ను జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పరామర్శించారు. శంకర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో విషయం తెసుకున్న ఆయన సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఆయన వెంట మాజీ జడ్పిటిసి మౌల్కర్ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.



# రాత్రి పూట ఆ రోడ్డు జర భద్రం

### -రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలో గుంతల మయమైన రోడ్లు

*రామకృష్ణాపూర్, ప్రభాతవార్త*



సూపర్ బజార్ రామాలయం, రాజీవ్ చౌక్ చౌరస్తా వైపు వెళ్లే దారి రోజు రోజుకి వాహ నాలు నడిపే వారికి ఇబ్బంది కరంగా మారు తుంది. చెన్నూర్ నియో జక వర్గం అభి వృద్ధి చెందుతున్న క్రమంలో రామకృష్ణా పూర్ పట్టణంలో మాత్రం కొన్ని ఏండ్లుగా ఆ రోడ్లు అలాగే ఉన్నాయి, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథలో భాగంగా గతంలో ఆ రోడ్డుని తవ్వడం జరిగింది. కాంట్రాక్ట్ నిర్లక్ష్యం వల్ల ఏండ్లు గడుస్తున్న ఇంకా పూర్తి కానీ సమస్యతో మిషన్ భగీరథ పనులు, తాత్కాలింటా సిమెంటుతో మరమ్మత్తులు చేయగా నెల రోజులుకే గుంతలు పడడం మొదలైంది ఇక వర్షాకాలం వస్తే ఆ రోడ్డులో వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. రాత్రిపూట ఆ రోడ్లో జర జాగ్రత్తగా వెళ్లాలని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ రోడ్లో గుంతలు పూడ్చి,మరమ్మతులు చేయకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఈ రోడ్డు ఏ అధికారికి కనిపియ్యడం లేదా అని చర్చించుకుంటున్నారు. అదేవిధంగా ఆ రోడ్డుపై స్కూల్ బస్సులు, కాలేజీ బస్సులు, కార్మికులు నిత్యం వెళ్తూనే ఉంటారు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ఆ రోడ్డు మీద ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుకుంటున్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి, మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ నిర్లక్ష్యం వల్ల రోడ్లు అన్ని గుంతల మయంగా మారాయని వాటిలో నీరు నిల్వ ఉండి వాహనదారులు నడిచి వెళ్లే ప్రజలు ప్రమాదానికి గురవుతున్నారని అనేక సంవత్సరాల నుండి ఈ రోడ్లు మరమ్మత్తులు చేయక ప్రమాదం బారిన పడుతున్నారు. మున్సిపాలిటీలో ప్రతి గల్లీలో ప్రతి చౌరస్తాలో ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవచూపి ఈ రోడ్డు పనులు వెంటనే చేయాల్సిందిగా డిమాండ్ చేశారు.

# జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

### -రిమ్స్‌లో ఓపీ సేవలు సాయంత్రం వరకు కొనసాగించాలి

### - టీఏజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



వర్షాలు సీజనల్‌లో జిల్లాలో విషజ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. సోమవారం రిమ్స్‌లోని ఓపీ సేవల విభాగంలో ఆయన రోగులతో మాట్లాడారు. ఉదయం నుంచి లైనులో నిలబడి ఉండడం 12గంటలకే ఓపీ సేవలు బంద్ చేయడం రోగులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పీహెచ్‌సీలో డాక్టర్ పోస్టులను భర్తీ చేసి రోగుల ఇబ్బందుల దృష్ట్యా రిమ్స్ ఓపీ సేవలు సాయంత్రం వరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు. డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పోడు భూములపై గిరిజనులకు కౌన్సిలింగ్

*జన్నారం, ప్రభాతవార్త*

జన్నారం మండలంలోని కవ్వాల్ హాస్టల్ తండాలో గల పాలగొరిలోని కవ్వాల్ రిజర్వ్ ఫారెస్టలో కంపార్ట్‌మెంట్ నెంబర్ 294లో కొంతమంది గిరిజనులు గత సంవత్సరం నుంచి చెట్లను కొట్టి పోడు చేసుకుంటున్నారు. అన్న కారణంగా సోమవారం రోజున లక్షెట్టిపేట సిఐ వై కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జన్నారం మండల ఎస్సై పి.సతీష్ సమక్షంలో ఫారెస్ట్ అధికారులు బృందం, పోలీస్ సిబ్బంది పోడు చేస్తున్నటువంటి భూముల వద్దకు వెళ్లి అట్టి వ్యక్తులను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. అట్టి భూమి విషయంలో ఏదైనా సందేహాలు ఉంటే చట్టపరంగా వెళ్లి పరిష్కరించుకోవాలని అన్నారు. పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ సిబబనంది గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.